# అమెరికా తెలుగు కథానిక

(పదవ సంకలనం)

సంపాదకులు

డా॥ పెమ్మరాజు వేణుగోపాలరావు

డా॥ వంగూరి చిట్టెన్ రాజు

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

స్థాపితం 1994

అమెరికా తెలుగు సాహిత్య వేదిక



రవి మాదాల & సుధా జ్యోత్స్న



నీహారిక & కృష్ణ

# అంకితం

శ్రీ రవీంద్ర మాదాలగారు ఇంజనీరింగు మరియు MBA పట్టభద్రులు. KEOGH కన్సల్టింగ్ సంస్థకు అధినేత. నిరంతరం చర్చావేదికలను నిర్వహిస్తూ, తన ఉపన్యాసాలతో అందరినీ ఉత్తేజపరుస్తూ రవీంద్రగారు అమెరికా అంతటిలోనూ మంచి పారిశ్రామిక నాయకునిగా పేరు గడించారు. TIE-GLOBAL ([illegible]) సంస్థకు అధ్యక్షులు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, తెలుగు సమాజ సంక్షేమానికీ, సంస్కృతికీ అనేకరకాలుగా సహాయం చేస్తూ వెన్నెముకగా నిలుస్తున్నారు. అమెరికాలో రవీంద్రగారి సహాయ, సహకారాలను అందుకోని తెలుగు సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లేరంటే అది అతిశయోక్తి కాదు. శ్రీ రవీంద్ర మాదాల, భార్య సుధా జ్యోత్స్న, చిన్నారులు నిహారిక, కృష్ణలతో వెల్లింగ్టన్, ఫ్లోరిడాలో నివసిస్తున్నారు.

సహృదయశీలునిగా, తెలుగు సమాజ శ్రేయోభిలాషిగా మన భాషకీ, సాహిత్యానికీ, సంస్కృతికీ చేదోడు వాదోడుగా అనేకమందికి ఆదర్శప్రాయులైన శ్రీ రవీంద్ర మాదాలగారికి సగౌరవంగా అభినందనలు తెలుపుతూ, ప్రతిష్ఠాత్మకమైన ఈ 'అమెరికా తెలుగు కథానిక' - పదవ సంకలనాన్ని వారి కుటుంబానికి అంకితం ఇస్తున్నాం.

- వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

# అమెరికా తెలుగు కథానిక

(పదవ సంకలనం)

సంపాదకులు

**డా॥ పెమ్మరాజు వేణుగోపాలరావు**
**డా॥ వంగూరి చిట్టెన్ రాజు**

అమెరికా తెలుగు సాహిత్య వేదిక

ముప్పై రెండవ ప్రచురణ

VANGURI FOUNDATION OF AMERICA, Inc
Houston, Texas

**AMERICA TELUGU KADHANIKA** *(VOL-10)*
*(An anthology of Short Stories by Telugu Writers of North America)*

ISBN : 1-892408-25-2

Publication No. 32

First Edition : July, 2008

© Respective Authors

*Published by :*
❖ **Vanguri Foundation of America Inc.**
Dr. Chitten Raju Vanguri, President
P.O. Box 1948, Stafford, TX 77497, USA.
Ph: 281-277-0445, e-mail: rvanguri@wt.net

*For copies in USA from publisher :*
Tax deductable donation : US $ 20 (more or less)
US Federal Tax I.D. # 76-0444238

*Designed & Produced by:*
**RACHANA ENTINTI PATRIKA,** Hyderabad - 500 044.

*Printed at :*
**Astro Printing**
10802 Rorak Road
Houston, TX 77099
USA
Phone : (281) 568-1010
E-mail : astroprinting@yahoo.com

# ఇందులో....


- ❖ క్రిస్మస్ పార్టీ — సరోజ ............ 11
- ❖ నరకంలో నాల్గు పావు గంటలు — చాకలకొండ రమాకాంతరావు ............ 15
- ❖ పసి వయసులు – పసిడి మనసులు — చల్లా సత్యవతి ............ 27
- ❖ చాదస్తం — జె.యు.బి.వి. ప్రసాద్ ............ 31
- ❖ జీవస్వరాలు — మాలెంపాటి ఇందిరా ప్రియదర్శిని ............ 41
- ❖ జీవనది — సాయి బ్రహ్మానందం గొర్తి ............ 45
- ❖ ఎంగేజ్మెంట్ — విప్లవ్ ............ 53
- ❖ అనుబంధం — మాచిరాజు సావిత్రి ............ 60
- ❖ ఇద్దరు దుర్మార్గులు — శ్రీనివాస ఫణికుమార్ డొక్కా ............ 69
- ❖ సాయము శాయరా డింభకా! — ఎస్. నారాయణస్వామి ............ 77
- ❖ భయం — వేమూరి వెంకటేశ్వరరావు ............ 84
- ❖ వేప పువ్వు — పూడిపెద్ది శేషుశర్మ ............ 92
- ❖ వెనుదిరిగితే....? — జయ సంగసాని ............ 97
- ❖ మీరెవరి తాలూకు! — నిడదవోలు మాలతి .......... 100
- ❖ జానకి — శ్యామలాదేవి దశిక .......... 112
- ❖ వినాయక వ్రతకల్పము — ప్రియ ఆదిరాజు .......... 117
- ❖ స్వాన్ రివర్ — నిర్మలాదిత్య .......... 122
- ❖ ఆమె ఎవరు? — గవరసాన సత్యనారాయణ .......... 130

❖ **తోడు** రాధిక నోరి .......... 134

❖ **నిన్ను నిన్నుగా ప్రేమించు!** సత్యం మందపాటి........... 147

❖ **వీడిన మబ్బులు** రవి పాలంకి .......... 154

❖ **గుర్రాలు – గుగ్గిళ్ళు** వేలూరి వేంకటేశ్వరరావు .......... 159

❖ **ఆరాధ్య దేవత** రామలింగ శర్మ దంతుర్తి .......... 170

❖ **మేలిముసుగు** మద్దూరి శివప్రసాద్ .......... 179

❖ **హీరోగారు** గరిమెళ్ళ నారాయణ .......... 185

❖ **అమ్మా! నాకు పెళ్ళి చెయ్యవూ....** సాయిలక్ష్మి .......... 190

❖ **బుఫే భోజనాలు** కాశీనాధుని రాధ .......... 196

❖ **ఏ తీరుగ నను....** దీప్తి కనుపర్తి .......... 200

❖ **స్వేచ్ఛ** ప్రభల శ్రీనివాస్ .......... 205

❖ **తోడు – నీడ** ప్రమీల సూర్యదేవర .......... 210

❖ **విలేఖరులూ! – వికట కవులూ!** వంగూరి చిట్టెన్ రాజు .......... 220

❖ **క్రీ.శ. 2092** విజయశ్రీ .......... 227

❖ **దయ్యానుభూతి** చింతపల్లి గిరిజాశంకర్ .......... 233

❖ **నత్వం శోచితుమర్హసి** రానారె .......... 237

❖ **రాళ్ళు** డా॥ ఏల్చూరి విజయరాఘవరావు .......... 245

# క్రిస్మస్ పార్టీ

◆ **సరోజ**

**ఆ** రోజు రాత్రి 7.30 గంటలకు డాక్టర్ మిత్రా, డాక్టర్ పరీనా వాళ్ళ బేస్‌మెంటులో పెద్ద ఆర్భాటంగా పిల్లల కోసం పార్టీ ఎరేంజ్ చేసారు. ఆరున్నర అడుగుల ఎత్తు ఉన్న పైన్ క్రిస్మస్ "ట్రీ", దానికి చిన్నవీ, పెద్దవీ అందమైన కలర్‌ఫుల్ బాల్స్ చక్కగా హేంగ్ చేసి, పైన క్రిస్మస్ గార్లండ్ వేసి, ఆకులన్నింటికీ నీలిరంగు లైట్లు అమర్చారు.

గెస్టులందరూ ఒకరొకరే వచ్చి.... కార్లు పార్క్ చేసి "వావ్, వావ్, గ్రేట్..... భలే వుందే... లేండ్‌స్కేపింగు అబ్బా.... లుకెట్ దిస్ డెకరేషన్, వాచ్ దిస్ రీత్, ఆ స్నోమేన్ చూడండి ఎంత బాగుందో" అని మాట్లాడుకుంటూ మిత్రాగారి ఇంట్లోకి అడుగు పెట్టారు.

"పిల్లలందర్నీ బేస్ మెంటులోకి వెళ్ళమనండి" చెప్పింది పరీనా. పిల్లలందరూ క్రిస్మస్ కుక్కీలు తీసుకుని కింది కెళ్ళిపోయారు. పెద్ద వాళ్ళందరూ లివింగ్ రూమ్‌లో కొందరూ, ఫామిలీ రూమ్‌లో మరికొందరూ, ఫార్మల్ డైనింగ్ రూములోనూ, కిచెన్‌లో బ్రేక్‌ఫాస్టు టేబిల్ దగ్గర కొందరు కూర్చొని, సాఫ్ట్ డ్రింక్స్, వైన్, చీజ్ అండ్ క్రాకర్స్, వెజ్జీ సమోసా, మినీ దోసెలూ, గారెలూ, జీడిపప్పు పకోడీలూ తింటూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

పరీనా వెళ్ళి పిల్లలందరికీ చీజ్ పిజ్జా చిన్న చిన్న ముక్కలూ, కోక్ ప్లాస్టిక్ గ్లాసుల్లో ఇచ్చి మళ్ళీ పైకి వచ్చింది.

"పిల్లలకి ఫోమ్ కప్స్‌లో ఇచ్చారా కోక్?" అడిగింది డాక్టర్ చిక్కుళ్ళ ప్రతిభా సుందరి.

"కొన్ని ప్లాస్టిక్‌వి, మరొకొన్ని ఫోమ్‌వి" చెప్పింది పరీనా.

"మా వెధవ ఫోమ్ కప్స్ తింటాడండీ!" అంటూనే మెరుపులాగా కిందికెళ్ళింది డాక్టర్ చిక్కుళ్ళ.

అప్పటికే వాళ్ళ రెండున్నరేళ్ళ పిల్లాడు హిమల్, మూడన్నరేళ్ళ పిల్లాడు మహిన్ కోక్ గడ గడా తాగేసి కప్పుల్ని కొరుకుతున్నారు.

"వెధవల్లారా నేను కాస్త అవతలి కెళ్తే చాలు మీరు చెలరేగిపోతారు" అంటూనే వాళ్ళ నోళ్ళు చెక్ చేయడం మొదలు పెట్టింది.

"హాయ్ గైస్, గర్ల్స్" అంటూ పిల్ల మూకంతా ఒకర్నొకరు పలకరించుకొని ఆటల్లో పడ్డారు. పిల్లల పర్యవేక్షణకి ఆ మధ్యనే ఇండియా నుండి వచ్చిన డా॥ పంచాగ్నుల చతుర్వేదిగారి అమ్మగార్ని పెట్టారు. పిల్లలందరూ వాళ్ళని అమ్మమ్మా, నానమ్మా అని పిలవాలని కూడా చెప్పారు. సరేనన్నారు ఆ నలభై మంది పిల్లలూను.

"అమ్మమ్మా, నానమ్మా కం అండ్ ప్లే వితజ్" అని పిలిచారు.

"నేను ప్రిటెన్డ్ డాక్టర్ని అమ్మమ్మా, నువ్వేమో పేషంట్. ఓపెపన్ యువర్ ఐస్"

చెప్పాడొకడు.

"ఒరే ఒరే కాసేపు నన్ను డాక్టర్‌గా వుండనివ్వరా నా బాబు కదూ, ఆ స్టెతస్కోపివ్వరా" బతిమాలింది అమ్మమ్మ.

"నో..... నో.... నో..."

"పోరా వెధవా, బ్రతిమాలే కొద్దీ మరీ చెట్టెక్కి కూర్చుంటున్నావు."

"ఐ కెన్ ఆల్సో సే వెధవ"

"నువ్వు అనకూడదు"

"వై నాట్? యూ ఆర్ సో బిగ్ అండ్ యూ ఆర్ సేయింగ్, నేనూ అంటాను. నేనివ్వను నా స్టెత్. యూ ఆర్ ఓన్లీ ఏ పేషంట్ అండ్ ఐ యామ్ ఎ డాక్టర్."

"అట్లాగైతే నేను నీతో ఆడను." చెప్పింది అమ్మమ్మ.

"ఓ కే ఫైన్....."

"ఓరి నీ దుంపతెగా...."

"వాటీజ్ దుంపతెగ అమ్మమ్మా? మై మమ్మీ సేస్ బంగాళదుంప, చామదుంప, చిలకడ దుంప. దె ఆర్ రియల్లీ టేస్టీ. ఈ దుంప నేనెప్పుడూ తినలేదు. ఐ విల్ ఆస్క్ మమ్మీ టు కుక్ వన్ డే దిస్ దుంపతెగ. యు కెన్ ఆల్సో కమ్ అండ్ ఈట్"

'ఓర్నీ బండపడ' ఈసారి మనసులో అనుకుంది పార్టీ అమ్మమ్మ.

"ఏయ్ కృష్ణా! ఇది రాధాకృష్ణ డాన్స్ చూడు. అట్లా ట్రై చెయ్యరా" చెప్పింది పార్టీ నానమ్మ.

"ఐ డోంట్ హావ్ రాధా టు డాన్స్ లైక్ దట్ నానమ్మా" సీరియస్‌గా మొహంపెట్టి చెప్పాడు మూడేళ్ళ క్రిష్ణ.

"హే మేమ్, ఐ వాంట్ టు ప్లే పోలీస్ ఆఫీసర్ గేం విత్ యు"

"ఇంకెవరితో అన్నా ఆడుకోరా" అంది అమ్మమ్మ.

"నో  ఐ వాంట్ టు ప్లే ఓన్లీ విత్ యు" అన్నాడా పార్టీ మనమడు.

సరే అని లేని జుట్టు పీక్కుంటూ వచ్చిందా బట్టతల అమ్మమ్మ.

టేబులు, కుర్చీ వేసుకు కూర్చున్నాడు కృష్ణ. పోలీసు ఆఫీసర్ జాకెట్ లాంటిది వేసుకుని వచ్చాడు పైన.

"హే మేమ్, ఐ కెన్ హెల్ప్ యు, ఐ యాం ఎ పోలీస్ ఆఫీసర్."

"ఓ.కే. దేరీజ్ ఎ ఫైర్ ఇన్ మై హౌస్. కెన్ యు హెల్ప్!"

కృష్ణ టాయ్ ఫోను తీసుకుని "హాయ్ గైస్, దేరీజ్ ఎ ఫైర్ యాక్సిడెంట్ ఇన్ స్కార్‌బొరో, నియర్ సెంటినరీ హాస్పిటల్. ఓ.కే. మేమ్ దే విల్ హెల్ప్ యు."

"థాంక్యూ"

❖ ❖ ❖

"హాయ్ పోలీస్ ఆఫీసర్, ఎవరో నా ఇంట్లోకెళ్ళి నా టీ.వీ దొంగలించారు. నాకు

హెల్ప్ చెయ్యి. ఆ బాడ్ పీపుల్‌ని పట్టుకోండి.”

“దే ఆర్ నాట్ బాడ్ పీపుల్ మేమ్ వాళ్ళకి టీ.వి. లేదు. అందుకని నీ టీ.వి తీసుకు వెళ్ళారు. ఇదిగో డబ్బు. కొత్త టీ.వి కొనుక్కో, రిలాక్స్ మేమ్, ఇదిగో కాఫీ తాగు.”

“పోలీస్ ఆఫీసర్లు కాఫీ కూడా ఇస్తారా?” అడిగింది అమ్మమ్మ.

“పోలీస్ ఆఫీసర్లు అన్నీ చేస్తారు” అంటూ చిన్న ప్లాస్టిక్ కప్పులో టీ పోసినట్లుగా చేసి అమ్మమ్మ కిచ్చాడు.

అమ్మమ్మ కూడా ఆ ఉట్టుట్టి టీ తాగింది.

“హాయ్ పోలీస్ ఆఫీసర్, నా కారు ఎవరో డామేజ్ చేసారండి”

“ఓ.కే. ఓ.కే. వేరీజ్ యువర్ కార్? ఐ కెన్ గో అండ్ ఫిక్స్ ఇట్” అని అటు వెళ్ళి ఒకసారి బేస్‌మెంటు అంతా తిరిగి వచ్చి.....

“ఐ ఫిక్సుడ్ యువర్ కార్” అని చెప్పాడు.

అమ్మమ్మ ఆశ్చర్యాన్ని నటిస్తూ, “ఓ.... మీరే ఫిక్స్ చేసారా! మెకానిక్ ఉన్నాడనుకున్నానే.”

“నో, నో పోలీస్ ఆఫీసర్ కెన్ డు ఎనీథింగ్.”

❖ ❖ ❖

నాలుగేళ్ళ జెన్నిఫర్, అదే వయస్సున్న శ్రీనివాస్ డాక్టర్ ప్లే మొదలు పెట్టారు.

శ్రీని అంటున్నాడు.

“నేను డాక్టర్ని”

“నేను కూడా డాక్టర్నే” అంది జెన్నిఫర్.

“నో యు కాంట్ బి ఎ డాక్టర్, యు ఆర్ ఓన్లీ ఎ నర్స్”

“వై?” అంటూ బిక్కమొహం పెట్టింది జెన్నీఫర్.

“ఆడపిల్లలు నర్సులే కావాలి, కానీ డాక్టర్లు కాకూడదు.”

జెన్నిఫర్ గట్టిగా ఏడుస్తూ “నో, ఐ వాంటు టు బి ఏ డాక్టర్” అంటూ ఇంకా గట్టిగా ఏడవటం మొదలు పెట్టింది. ఎంత గట్టిగా ఏడ్చిందంటే, ఆ ఏడుపుకి పైన వున్న వాళ్ళమ్మ అరీన్, వాళ్ళ నాన్న డాక్టర్ లక్కరాజు హడావుడిగా కిందకు పరుగెత్తుకొచ్చారు.

❖ ❖ ❖

ఆ రోజు పార్టీకి హెల్ప్ చేయటానికి వచ్చిన క్రిస్టీనా పెద్ద పెద్ద మసాలా దోసెలు కొన్ని, చిన్న చిన్న దోసెలు కొన్ని ట్రేలో పెట్టుకొని కిందకు తీసుకువచ్చింది.

“నాకు పెద్ద దోసె కావాలి” చెప్పాడు శ్రవణ్.

“నాక్కూడా పెద్ద దోసే కావాలి” అన్నాడు రోహిత్.

“నువ్వు పెద్ద దోసె తినకూడదు, బికాజ్ యు ఆర్ ఓన్లీ త్రీ ఇయర్స్ ఓల్డ్ అండ్ ఐ యామ్ బిగ్, ఐ యామ్ సిక్స్ ఇయర్స్ ఓల్డ్. సో ఐ కెన్ హావ్ బిగ్ దోసె టూ” అంటూ కిందపడి దొర్లుతూ గట్టిగా ఏడవటం మొదలు పెట్టాడు రోహన్. క్రిస్టీ నాకు ఏం చేయాలో తోచక ఆ దోసెల ట్రే అక్కడ టేబిల్ మీద పెట్టి వెళ్ళిపోయింది. శ్రవణ్ వెళ్ళి పెద్ద దోసె

తెచ్చుకొని, రోహన్‌కి చిన్న దోసె తెచ్చి ఇచ్చాడు. దాంతో రోహన్ ఏడుపు తారా స్థాయికి చేరుకుంది.

❖ ❖ ❖

రెండేళ్ళ శైలి తన టాయ్ స్ట్రోలర్‌లో తెచ్చుకున్న ఐదారు బొమ్మలు బైటకి తీసి, వాటికి జుట్టు దువ్వి, స్నానం చేయించి, నైట్ డ్రెస్‌లు వేసి బెడ్స్ మీద పడుకోబెట్టి, కంఫర్టర్ కప్పి లాలి, లాలి అంటూ జోల పాడుతూ తను కూడా వాటి పక్కన కొంచెం సేపు పడుకుని లైటాపి, "బేబీ ఈజ్ స్లీపింగ్, ఉష్" అంటూ తన మమ్మీ దగ్గరకు వెడతానంటూ పైకి వెళ్ళింది.

"మా లిటిల్ మమ్మీ వచ్చిందండీ" అని ఎవరితోనే చెపుతూ శైలిని ఎత్తుకుంది వాళ్ళమ్మ ఉషాబాల.

❖ ❖ ❖

రాత్రి పదకొండు గంటలయింది. నాన్, మలై కోఫ్తా, స్పానిష్ రైస్ ఇడ్లీ, లజానియా, రైస్ నూడిల్స్, వైట్ బ్రెడ్‌తో చేసిన చట్నీ సాండ్‌విచ్, మాంగో మిల్క్‌షేక్ వగైరాలతో డిన్నరు ముగించి అక్కడే ట్రేలో ఉన్న కిళ్ళీలు వేసుకొన్నారు కొంతమంది.

"వాటీజ్ దట్?" అడిగాడు డాక్టర్ రాబర్ట్.

"ఇండియాలో ఏదైనా పెద్ద డిన్నరు లేదా పార్టీ తరువాత ఇది వేసుకుంటారు. దీనిని పాన్ అని కూడా అంటారు." చెప్పారు డాక్టర్ మిత్రా.

"ఆ మధ్య ఈ కిళ్ళీ వేసుకోవడం వల్ల నాకు నోరంతా పాడై పోయింది. రెండు నెలలు బాధ పడ్డాను. అప్పుడు మా ఫామిలీ డాక్టరు నన్ను ఓరల్ సర్జను దగ్గరకు పంపిచ్చింది. నన్ను చూడటంతో 'పాన్ వేసుకున్నారా?' అని అడిగాడు డాక్టర్. 'జన్మలో ఎప్పటికీ వేసుకోకండి' అనటమే కాకుండా, 'మీరు చాలా అదృష్టవంతులు. చాలా మంది ఈ పాన్ తినటం వల్ల కేన్సర్ వచ్చిన వాళ్ళు ఉన్నారు' అని చెప్పాడు" అన్నది మహేశ్వరి.

మిత్రా, పరీనా అందరికీ థాంక్స్ చెప్పి వైన్ బాటిల్స్ ఇచ్చి గుమ్మం దాకా సాగనంపారు. బైట స్నో పడుతూ ఎంతో ఆహ్లాదంగా ఉండి చూడటానికి. పిల్లల్లో చాలామంది నిద్ర పోవటంతో వాళ్ళ నాన్నలు పిల్లల్ని ఎత్తుకొని తీసుకెళ్ళి కారు సీట్లలో పడుకో పెట్టడం మొదలైన పనులన్నీ యధాప్రకారం చక చకా జరిగిపోయాయి.

❖ ❖ ❖

పార్టీ అమ్మమ్మ, నానమ్మలు వాళ్ళ కొడుకులతో ఇళ్ళకు వెళ్ళిన తరువాత కూడా ఈ పార్టీ గురించి ఆలోచిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా ఇంగువగారి అమ్మాయి ఇంకా ఎక్కువగా ఆలోచిస్తూ పిల్లల ప్లే రూమ్‌లోకి వెళ్ళి రకరకాల బొమ్మలతో ఆడుకోవడం మొదలు పెట్టింది. చతుర్వేది అమ్మగారు యు.ఎస్.ఎ. పజిల్ చెయ్యటానికి ప్రయత్నిస్తోంది. మొత్తం మీద ఈ సారి అమ్మమ్మ, నానమ్మలు ఆ రోజు నిద్ర పోలేదు. పసితనంలో వారు కనీ వినీ ఎరుగనటువంటి ఆ బొమ్మలతో చాలా ఎంజాయ్ చేశారు. ❖

# నరకంలో నాల్గు పావు గంటలు

◆ చాకలకొండ రమాకాంతరావు

గోపీగారు అనగా డా. గోపాలరావుగారు ఈ మధ్యనే రిటైర్‌మెంటు తీసుకున్నారు. తీసుకొన్నాక తెల్సింది. వారికి అది ఎంతో టైరింగ్ అని. పనిచేస్తున్నంత కాలం ఒక్క క్షణం తీరిక లేకుండా పరుగులతో జీవితం గడిచింది. మూడు దశాబ్దాల క్రితం I.I.T. మద్రాసులో M.Tech పూర్తిచేసి Ph.D. చేయను అమెరికా వచ్చారు. వచ్చిన వారు అతి పిన్న వయసులోనే డాక్టరేటు పుచ్చుకొని తిరిగి భారత దేశానికి వెళ్లిపోదామనుకున్నారు. కాని అందరిలాగా అమెరికా ఊబిలో పడిపోయి రిటైర్‌మెంటు దాకా వచ్చారు. కొట్టే చేయి, తిట్టే నోరు వూరకుండలేవు అంటారు గదా, అలాగే పని లేకుండా కూర్చోవడం రావు గారికి నరకంలా తోచింది. ఉద్యోగంలో ఉన్నపుడు కాస్త తీరిక దొరికినపుడు కంప్యూటర్ సైన్స్‌ను గూడా బాగా మథించారు. యిప్పుడు గూడా సగం కాలం కంప్యూటర్ మీదే వెళ్ళబుచ్చుతారు లెండి.

గోపీగారు West Chesterలో RT 747 దగ్గర సొంత యింట్లో ఉంటారు, రోజు ఉదయమే లేవడం, ఏడు గంటలకే ఆఫీసు కెళ్ళడం అలవాటు. యిప్పుడు ఎంత బద్దకించినా 7 కల్లా మెలకువ వచ్చి, నిద్ర లేచి రెడీ అవుతారు. కాని ఆ తరువాత చేయాల్సిందేమో అర్థం కాదు. అందుకని రోజూ భార్యను యివి కావాలా, అవి కావాలా అని అడిగి పని గట్టుకుని, Tri Country Mall కో Sams కో, Jungule Jimకో వెళ్ళి వస్తుంటారు. ఏమండి దగ్గరలో ఉన్న Bigs లోనో, Kroger లోనో ఉల్లిపాయలు తెండి యిపుడు కూరలోకి అర్జంటుగా కావాలన్నా, వినరు, నేరుగా Sams కో, Jungule Jim

కో వెళతారు. మరి కాలక్షేపం కావలి గదండి.

యిలాగే ఒక రోజు ఉదయం 10 గంటలకు Sams కని బయలుదేరారు. 747 ఎక్కి యించు మించు Walgreens దగ్గరగా వస్తుండగా ఏదో చెప్పలేని నీరసం అనిపించింది, మైకం కమ్ముతున్నట్లనిపించింది. వెంటనే కారు లెఫ్ట తీసుకొని Bigs పార్కింగ్‌లోకి తీసుకు వెళ్ళారు. కారు పార్క్ చేసుకొని వెంటనే 911 కు సెల్‌ఫోను చేసి తన పరిస్థితి, తానెక్కడ ఉన్నదీ చెప్పి సహాయం అడిగారు. మైకం కల్గుతున్నా అతి కష్టం మీద, కారు డోరు తెరచి, గాలి పీల్చుకుంటూ గుండె పట్టుకుని కూర్చున్నారు. అక్క ఏమీ నొప్పిలేదు. మరి సంగతేమిటో అర్ధం కాలేదు. క్షణాలలో Emergency Vehicles దగ్గర కొస్తున్న శబ్దం వినిపించసాగింది. గోపీగారికి స్పృహ లోపిస్తున్నది, ప్రాణం ఎక్కడో తేలి పోతున్నది.

అలా ఎంతసేపు జరిగిందో తెలియదు, ఉన్నట్టుగా ఉండి ఏదో సందడి, సన్నాయి మేళం, దేవ దుంధుభుల వంటి తియ్యని వాయిద్యాలు వినిపించసాగాయి. కనులు విచ్చుకున్నాయి. చూపులు కూడా కనిపిస్తున్నాయి. దూరంగా ఒక ఊరేగింపులా జనం కలిసి వస్తున్నారు. ఎటుచూచినా చాలా అందంగా ఉంది. ముందుగా ఆ గుంపులో వాద్యగాళ్లు, వారి వెనుక మహిష వాహనము మీద సుందరాకారముతో తేజోమానంగా వెలిగిపోతున్న ఒక మహానుభావుడు వస్తున్నారు. గోపిగారికి అనుమానం వేసింది, తను శరీరం వదిలి నరక లోకానికి రాలేదు గదా అని. ఐనా తెలుగు సినిమాలలో చూపినట్లు భయంకరాకృతిలో యిద్దరు యమకింకరులు వచ్చి దబా దబా తన్నుకుంటూ, బడ బడా ఈడ్చుకు పోవాలి గాని యిలా ఎవ్వరూ రాకుండా తనే ఒక్కడిని ఎలా వచ్చాను సుమా అని ఆశ్చర్యపోయాడు. మరి వస్తున్న ఈ మహానుభావుని వాలకం చూస్తే యముడిలాగ లేదు, మరి ఈతడు ఇంద్రుడేమో, తను వచ్చింది స్వర్గమేమో అని ఒక క్షణం తలపోసి చుట్టూ చూసారు. ఎక్కడ చూసినా చాలు అందంగా సుందరంగా నందన వనంలా కనపడింది. ఆహా యిది స్వర్గమే లేకుంటే యింత సుందరంగా ఉంటుందా, ఎటు చూచినా పాపుల రోదనలు, రక్త మాంసములు, దుర్గంధము నిండిన వైతరణీ నది కనపడాలి కదా, అలా లేదంటే యిది స్వర్గమే, చస్తే చచ్చాను, హాయిగా రంభ, ఊర్వశీ మొదలగు వారి ఆట, పాట చూస్తూ యిక్కడే ఉండిపోవచ్చు అని సంబరపడి పోయారు. యింతలో ఆ దివ్యపురుషుడు వస్తున్న వాహనం గుర్తొచ్చింది, అది తప్పకుండా మహిషమే. మరి ఆ దివ్యపురుషుడు ఇంద్రుడైతే తెల్లని ఐరావతమనే ఏనుగు మీద రావాలి కదా, ఇంద్రుని వాహనము తెల్లని ఐరావతమనే ఏనుగు అని కదా పెద్ద బాల శిక్షలో చదువుకొన్నాము, మరి ఈ ఇంద్రుడుగారు మహిషం మీద వస్తున్నారేమిటబ్బా? ఏమైన యముడు, ఇంద్రుడు వాహనాలు మార్చుకున్నారా అని నానా రకాలుగా ఆలోచిస్తూ కొంచెం భయంతో బిక్క చచ్చిపోయి చూస్తున్నారు.

యింతలో ఆ మహానుభావుడు దగ్గరకు సమీపించి, “చిరంజీవ చిరంజీవ సుఖీభవ

సుఖీభవ" అన్నారు. అప్పుడు గోపీగారు ధైర్యం బిగబట్టుకొని "స్వామి తామెవరు" అని ప్రశ్నించారు. తెలుగు సినిమాలో సత్యనారాయణ లాగా అదే ఫక్కీలో "యముండ" అని జవాబిచ్చారు ఆ మహానుభావుడు. అరే అంత సత్యనారాయణ లాగేనే అంటున్నారు, ఈయనను జూచి సత్యనారాయణగారు ఈ డైలాగు నేర్చుకున్నారా, లేక సత్యనారాయణను జూచి ఈయన నేర్చుకున్నాడా అని అనుమానం వచ్చింది. ఆ విషయం వారినే అడుగుదామా అనుకొని, మరల ధైర్యం చాలక, అయినా సత్యనారాయణగారు యింకా భూలోకంలోనే ఉన్నారు గదా, కనుక ఆ సినిమా జూచి వీరే కాపీ గొడుతున్నారని సర్ధిచెప్పుకున్నాడు. యింతలో తన పరిస్థితి గుర్తొచ్చి "సామీ! మీరేమో యముండ అంటున్నారు, చుట్టూ చూస్తే స్వర్గంలా ఉంది, మిమ్మల్ని జూస్తే యముడి తీరులో లేరు, ఆపై నన్ను "చిరంజీవ చిరంజీవ సుఖీభవ సుఖీభవ" అని దీవించారు. మీరు యములైతే, ఇది నరకమైతే యింక నేను "చిరంజీవి" నెలా అవుతాను. సుఖముగా ఎలా ఉంటాను స్వామి? కాస్త సవరించి దీవించండి" అన్నారు. దానకి ఆ దివ్య పురుషులు "నాయనా భయపడకుము, నువు మరణింప లేదు, మేమే మిమ్ము పిలిపించాము."

గోపీగారు అందుకొని "అప్పుడే అనుకొన్నా స్వామీ, యమభటులు లాక్కు రాకపోతే, నేను మరణించలేదని ఇందులో ఏదో తిరకాసు ఉందని, స్వామి! మరి నే వెళ్ళి రానా" అన్నాడు వీపు వెనుకకు తిప్పి, తిరిగి కారు దగ్గర కెళదామని.

"త్వరపడకు నాయనా, త్వరపడకు, నిన్ను యిక్కడికి రెండు ఉద్దేశాలతో పిలిపించాను. ఒకటి నీ స్వకార్యము, నీవు చేసిన పాపాలు అత్యల్పాలు, కనుక దానికి ఒక గంట నరకలోక దర్శనము చాలు, ఈసారి నిజంగా మరణించినపుడు, యిక్కడకు రాకుండా నీవు నేరుగా స్వర్గానికి వెళ్ళవచ్చు. రెండు స్వామి కార్యము, అనగా నా కార్యము. నీవు యీ గంట సేపు యిక్కడ గడిపి యిక్కడి విశేషాలు, మార్పులు తెలుసుకొని నీవు భూలోక వాసులకు అవి తెలియజేయడం" అన్నారు యముల వారు చిద్విలాసంగా.

అరంగుళం సందిస్తే, ఆమడ దూరం ఆక్రమించే గోపిగారికి ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. ఇండియాలో ఉన్నపుడు ముక్తసరిగా, అవసరానికి మాత్రమే మాట్లాడే మితభాషిగా పేరుతెచ్చుకొన్న గోపలరావు, అమెరికా నీళ్ళు ఒంటబట్టగానే వక్తగా మారిపోయి, ఉన్నదానికి, లేనిదానికి, ఏ విషయం లేకుండనే గంటలు గంటలు మాట్లాడడం నేర్చేసుకున్నారు. ఆ విధంగానే ఆఫీసులో తెల్లవారి మధ్య గొప్ప పనివాడుగా (పనివాడు అంటే వాగుడుకాయయైతే చాలుగా ఇక్కడ) పేరు తెచ్చుకొన్నాడు మరి. యముడుగారు తామే పిలిపించారని చెప్పగానే చావు భయం పోయి, యింక గొంతు విప్పి ధైర్యంగా యమునితో సంభాషణ ప్రారంభించారు గోపీగారు యీ విధంగా.

"స్వామీ మీ ఉద్దేశం బాగుంది. కాని నా పరిస్తితి చూడండి, మా ఆవిడ Krogerకు వెళ్లి ఉల్లిపాయలు తెమ్మన్నది, నేనేమో Sams కు బయలుదేరాను ఒక పది సెంట్లు

తక్కువని, మరి మీరు మధ్యలో నన్న యిలా పిలిపించారు, మా ఆవిడ కూర గతేం గాను?”

“నాయనా! నీవు అంత కూర సంగతి పట్టించుకొనేవాడివైతే దగ్గరున్న Krogerకు పోకుండా 6 మైళ్ళ దూరం ఉన్న Samsకు బయలుదేరుతావా?”

“అవుననుకోండి, స్వామి, మీకు తెలియందేముంది, కాస్త కాలక్షేపం అవుతుందని, ఒక 10 సెంట్ల తక్కువ బిల్లు చూపిస్తే మా ఆవిడ సంతోషిస్తుందని.”

“మరి నాయన ఆ పది సెంట్ల మోయన గ్యాస్ ఖర్చు కాదా?”

“స్వామి! పెద్దగా అనకండి, మా ఆవిడ వింటుంది, మీరు చెప్పేది నిజమే, కాని మా ఆవిడకు ఆ విషయం తట్టదులెండి CPU చిన్నది.”

“పిచ్చివాడా! మీ ఆవిడకు నీలాగా డిగ్రీలు లేవేమో, కాని నీ కంటే రెండాకులు తెలివిగలది, పది నిముషాలైన నీ వాగుడు వినకుండా చెవిలో పెట్టుకొన్న దూది తీయవచ్చని అలా నటిస్తుంది, అంతేగాని నీ నిర్వాకం తెలియక కాదు. పోనిలే నీవు నా కోసం ఒక గంట నరకంలో గడిపినందుకు నీవు మోసుకెళ్ళగలిగి నన్ని ఉల్లిపాయలు మా నరకోద్యానవనంలో కోసుకొనిపో నాయనా”.

“తవ్వుకెళ్ళిపో అనాలేమో స్వామి తాము ఏమీ అనుకోకపోతే”

“అవును నీవే కరెక్ట్” అంటూ యముడుగారు ముందుకు సాగారు, మహీష వాహనంలో తన వెనుక గోపీగారిని కూర్చోబెట్టుకొని. మరి గోపీగారు ఆహుతులు గదా, అందుకే యీ మర్యాద. దారంతా యముల వారి చెవి పక్కనే ఉన్న గోపీ ప్రశ్నలతో యముల వారి చెవిని యించు మించు కొరుక్కుతింటూ, ప్రశ్నలతో యమ బాధ పెట్టడం అంటే, ఏమిటో యముల వారికి రుచి చూపించాడు. యముల వారికి సహనం చచ్చిపోయిన, మర్యాదకైతేనేమి, గోపిని పిలిపించిన కార్యసాధనకైతే నేమి ఓపికగా సమాధానాలు చెపుతున్నారు.

మహీషం అందమైన వనముల మధ్య, సుందర భవనాల మధ్య నరకలోకంలో వెళ్ళుతూ చివరకు యమభవనం చేరింది. ఆ భవనం చూడగానే యముల వారికి స్వర్గం కనిపించినంత ఆనందం వేసింది, గోపీగారి నోటికి బెడిసి, చెవులు అందనంత దూరంగా నిల్చొని “యింక లోనికి వెళ్ళదాము నాయనా” అన్నారు.

ఆ భవనం ఆవరణంలోనే ప్రక్కన వేరే పెద్ద భవనం ఉంది. దాని ముందు “యమ సాఫ్ట్‌వేర్ Exports" అని బోర్డు ఉంది. యింక ఉండబట్టలేక గోపీగారు యమునితో –

“స్వామీ యీ బిల్డింగులో ఎవరు ఉంటారు.”

“నాయనా యింతకు మునుపు యిసకేస్తే రాలనట్టు యిక్కడ సాఫ్ట్‌వేర్ పారిశ్రామికులు ఉండేవారు”

“స్వామీ! ఉండేవారు అంటే యిప్పుడు లేరా”.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/America+Telugu+Kathanika+Volume+10](http://kinige.com/book/America+Telugu+Kathanika+Volume+10)**

* * *